# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## రైతులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్


రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**ధారూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. మంగళవారం ధారూర్ మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో హరిదాసుపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ లోని ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల పండించిన ప్రతి చివరి గింజ కొ నుగోలు చేస్తామని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులు, లారీలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. రైతులు వరి ధాన్యాన్ని కొ నుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలు జరగాలని అన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# విశిష్ట సేంద్రియ రైతు సదానంద్‌రెడ్డికి సన్మానం

**వికారాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు టి.సదానంద రెడ్డికి విశిష్ట సేంద్రియ రైతు గా సన్మానించారు. మంగళవారం నకిరేకల్ లో మహాత్మ గాంధీ విజ్ఞాన జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల సమన్వయంతో విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ రంగంలో మహాత్మా గాంధీ ఆవలంబించిన స్వదేశీ, సుస్థిర అభివృద్ధి విలువల ు విస్తృతంగా ప్రాచుర్యం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సేంద్రియ వ్యవసాయ రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ మిగతా 2లో


సన్మానిస్తున్న గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల ప్రతినిధులు

# కోట్‌పల్లి ఆశలు చిగురిస్తున్నాయ్

**పూర్తిస్థాయి ఆధునీకరణకు అడుగులు**

- రూ.100 కోట్ల ప్రతిపాదనకు రేవంత్ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- వికారాబాద్, తాండూరు పరిధిలో 9,200 ఎకరాల ఆయకట్టు
- గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా సగం భూములు ఎడారి
- శిథిలావస్థలో తూములు, షట్టర్లు
- కాలువలోకి ప్రవహించాల్సిన సాగునీరంతా వాగుల పరం
- పైర్లను కాపాడుకోవటానికి రైతుల అష్టకష్టాలు
- అన్ని సమస్యలను అధిగమించడంతో జోరుగా సాగుతున్న కాలువ పనులు
- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కృషికి అన్నదాతల జేజేలు
- 20 ఏళ్ల కష్టాలు గట్టెక్కనున్నాయని హర్షం


9400 ఎకరాలను సస్యశ్యామలం చేయాల్సిన కోట్‌పల్లి ప్రాజెక్టు


పూడిపోయిన పంట కాలువలను తవ్వుతున్న దృశ్యం


ప్రాజెక్టు పరిధిలో పూడుకుపోయిన పంట కాలువ

**(పెద్దేముల్-ప్రభాతవార్త)**

మధ్యతరహా ప్రాజెక్టు అయిన కోట్‌పల్లికి మంచి రోజులు రానున్నాయి. ఈ ప్రాజెక్టు అభివృద్ధికి పట్టిన గ్రహణం వీడింది. దాదాపు రూ.100 కోట్లు ఖర్చుపెట్టి కాలువల పనులు చేపట్టడంతో రెండు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న రైతుల ఆశలు చిగురిస్తున్నాయి.

**15 ఏళ్లుగా ప్రతిపాదనలకే పరిమితం**

కోట్‌పల్లి ప్రాజెక్టు ఆధునికీకరణ కోసం ఏటా పంపుతున్న ప్రతిపాదనల ప్రక్రియ ప్రసహనంగా మారింది. 2011-12లో రూ.27 కోట్లకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదించగా మంజూరవ్వలేదు. 2022లో 124.95 కోట్లకు ప్రతిపాదించారు. అవికూడా బ్రేక్‌పడ్డాయి. అన్ని నిధులు అవసరం లేదంటూ అప్పటి ప్రభుత్వం నిపుణులతో అధ్యయనం చేయించి ఆధునికీకరణకు రూ.39.32 కోట్లు చాలని తేల్చింది. సంబంధిత ఫైల్ ఆర్థికశాఖకు వెళ్లినా ఆమోదం అవ్వలేదు. 2024లో రూ.110 కోట్లతో ప్రభుత్వానికి మరోసారి ప్రతిపాదన వెళ్లగా..ఆ ప్రక్రియ అక్కడితోనే ఆగిపోయింది. ఆ తర్వాత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చొరవతో పూర్తిస్థాయి ఆధునికీకరణకు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసింది.

వికారాబాద్, తాండూరు నియోజకవర్గంలోని 9,200 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేలా 1962లో కాగ్నా నదిపై కోట్‌పల్లి వాగు నిర్మించారు. ఈ ప్రాజెక్టుకు రెండు టిఎంసిల నికర జలాల కేటాయింపు కూడా ఉంది. ప్రాజెక్టును నిర్మించిన తర్వాత ఇప్పటి వరకూ ఆధునికీకరించిన దాఖలాలు లేవు.

**ప్రాజెక్టుల్లో నీరున్నా చేలకు అందని దుస్థితి**

దీంతోప్రాజెక్టుకు సంబంధించి కాలువలు, తూములు శిథిలావస్థకు చేరాయి. ప్రాజెక్టు నిండిన ప్రతియేటా రబి సాగుకు గాను పెద్దేముల్ మండల పరిధిలోని మంచన్‌పల్లి, కొండాపూర్, మదనంతాపూర్, రెగొండి, రుక్మాపూర్, మంబాపూర్, ఖానాపూర్, బండపల్లి, జనగాంతో పాటు ధారూర్ మండలంలోని గట్టెపల్లి, రుద్రారం, నాగసమందర్, అల్లాపూర్ తదితర గ్రామాలకు సాగునీటిని వదిలేవారు. కాలువలలో పిచ్చి మొక్కలు మొలవడం, తూములు, షట్టర్లు మరమ్మతులకు నోచుకోక పోవడం కారణంగా.. ప్రాజెక్టు జలాలు మంచన్‌పల్లి, నాగసమందర్ తదితర వాగులలో కలిసి వృథా అయ్యేది. ఫలితంగా సగం ఆయకట్టు భూములకు కూడా సాగు నీరందక రైతులు అష్టకష్టాలు అనుభవించారు. చివరి భూములు ఎండిపోయిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి.

**ఏటా బీటలువారుతున్న 4వేల ఎకరాలు**

ప్రస్తుతం అతికష్టం మీద 4వేల ఎకరాలకు సాగు నీరందుతోంది. మిగతా ఆయకట్టు భూములు ఎడారిలా తలపిస్తున్నాయి. కాలువలు, తూములు మరమ్మతులకు నోచుకోక ఇంతకింతకు సాగువిస్తీర్ణం తగ్గుతుండటంతో ఆయకట్టు దారులు ఆందోళన చెందుతున్నారు. సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా కాలువలు కబ్జాకు గురువుతున్నాయి. ఇంతకింతకు సాగు విస్తీర్ణం తగ్గుతుం డటంతో పచ్చని పంట పోలాలు కళాహీ నంగా మారాయని రైతులు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడి రైతుల అవస్థలను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అసెంబ్లిలో ప్రస్తావిం చటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.

**పెద్దేముల్ పరిసరాల్లో పనులు ప్రారంభం**

ప్రభుత్వం కోటపల్లి ప్రాజెక్టుపై దృష్టిసారించి కాలువల మరమ్మతులకు రూ. 100 కోట్లు మంజూరు చేసింది. దీంతో మండలంలోని పెద్దేముల్, తింసాన్‌పల్లి, జనగాం తదితర గ్రామాలలో కాలువల ఆధునికీరణ పనులను ప్రారంభించారు. కాలువల మరమ్మతులు చేపట్టడంతో ప్రాజెక్టు పూర్వ వైభవం సంతరించుకొని మండలంలోని ఆయా గ్రామా లు సస్యశ్యామలం కానున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. కోటపల్లి ప్రాజెక్టు కాలువల ద్వారా సాగు నీటిని వదలడంతో భూగర్భజలాలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుంది.

**పర్యాటకంగానూ ఊతం**

సాగునీటి పరంగానే కాకండా కోట్‌పల్లి వాగు పర్యాటకం గానూ సందర్శకులను అలరిస్తోంది. వీకెండ్ సందర్భాలలోను, ఇతర పర్వ దినాలప్పుడు హైదరాబాద్‌కు చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు కోట్‌పల్లి వాగును సందర్శిస్తారు.





రాస్తారోకో చేసి నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు, అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# ఆగని విలీనం సెగలు

## శామీర్‌పేటను ప్రత్యేక డివిజన్ చేయాలని డిమాండ్

### బిజెపి నాయకులు రాస్తారోకో..అరెస్టుల పర్వానికి దారితీసిన ఆందోళన

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసిలో శామీర్‌పేటను మరో డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు శామీర్‌పేట రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేశారు. మంగళవారం శామీర్‌పేట రాజీవ్‌రహదారిన బిజెపి నాయకులు నినాదాలు చేస్తూ శామీర్‌పేటను జిహెచ్ఎంసిలో విలీనం చేసినందున తూంకుంట సర్కిల్‌లో తూంకుంట డివిజన్ ఏర్పాటు చేసినందున శామీర్‌పేటను మరో డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు రాస్తారోకో చేశారు. శామీర్‌పేటను జిహెచ్ఎంసిలో విలీనం చేయటాన్ని వ్యతిరేకించినట్లు అయితే శామీర్‌పేటను డివిజన్ చేయకపోవటం దారుణమని దీన్ని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జిహెచ్ఎంసిలో డివిజన్‌కు 50నుంచి 60వేలు ఓటర్లు అనటం సరికాదని, దీంతో ప్రజలకు సరైన పరిపాలన అందుబాటులో ఉండదని, 30వేల ఓటర్లకు డివిజన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం, జిహెచ్ఎంసి అధికారులు గుర్తించాలని శామీర్‌పేటను డివిజన్ చేయాలని కోరుతున్నట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. శామీర్‌పేటలో రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేసిన బిజెపి నాయకులు బోయిని శివ, దేశం పవన్‌గౌడ్, శ్రీకాంత్, వంగ రవికిరణ్‌రెడ్డి, వంగ కార్తీక్‌రెడ్డి, విష్ణు, దుర్గాప్రసాద్, హరి, కార్తీక్, మహేశ్‌యాదవ్‌లను శామీర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు.

# చలికి జిల్లా వాసులు గజగజ

- 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రత
- తెల్లవారుజామున, సాయంత్రం పొగమంచు
- పేదలకు బాసటగా దుప్పట్లు పంచుతున్న దాతలు

**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త :** జిల్లాలో పెరుగుతున్న చలి తీవ్రతకు తోడు కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో సామాన్య ప్రజలు గజగజ వణుకుతున్నారు. ముఖ్యంగా తెల్లవారు జామున, సాయంత్రం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటోంది. జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదతవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. చలి తీవ్రత మూలంగా వృద్ధులు, పసిపిల్లలు ఊపిరితిత్తుల సమస్యలతో అస్వస్థతకులోన వుతున్నారు. చలి నుండి శరీరాన్ని కాపాడుకోవడానికి వస్త్రధారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, స్వెటర్ లేదా జాకెట్ ధరించడం వల్ల శరీర వేడి బయటకు పోకుండా ఉంటుందని డాక్టర్లు పేర్కొంటున్నారు.. ముఖ్యంగా తల, చెవుల ద్వారా శరీర ఉష్ణోగ్రత త్వరగా తగ్గిపోయే అవకాశం ఉన్నందున మఫ్లర్లు లేదా మంకీ క్యాప్‌లు వాడాలని పేర్కొంటున్నారు. చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్సులు ధరించడం వల్ల రక్త ప్రసరణ సాఫీగా జరిగి శరీరం వెచ్చగా ఉంటుంది. ఈ నేపథ్యంలో పేదలను ఆదుకోవటానికి దాతలు ముందుకు వచ్చి పేదలకు దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలం జిహెచ్ఎంసి తూంకుంట సర్కిల్‌లోని దేవరయాంజాల్‌లో బిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు జయశ్రీ సురేశ్‌కుమార్‌ల పుట్టిన రోజును పురస్కరించుకుని పేదలకు 50 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ బిఎన్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు, అధ్యక్షులు బిఎన్ రాంమోహన్ మాట్లాడుతూ చలి కాలంలో దుప్పట్లు లేని వారు ఇబ్బందులు పడుతున్నట్లు వారికి కొంత వరకు అయినా సహాయం అందించటానికి సేవలు అందించాలన్న లక్ష్యంతో జయశ్రీ సురేశ్‌కుమార్ సీనియర్ మేనేజర్ ఇండియన్ బ్యాంకు వారు 60వ పుట్టిన రోజును పురస్కరించుకుని ఎస్‌బిఐ రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ సురేశ్‌కుమార్, వారి కుమారుడు సుజయ్ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. విద్యనే భవిషత్‌కు బలమైన పునాది అంటూ ఆర్థికంగ వెనకబడిన విద్యార్థులకు పుస్తకాలు,పాఠశాల బ్యాగులు, విద్యా సామాగ్రి, అంగన్‌వాడి కేంద్రంలో, సెయింట్ క్లారెట్ హైస్కూల్‌లో ఆర్థికంగ వెనకబడిన విద్యార్థులకు 2 లక్షల 40వేల రూపాయల ఫీజులు వారు చెల్లించినట్లు ఆయన తెలిపారు. దాత సురేశ్‌కుమార్ మాట్లాడుతూ సేవా భావంతో చేసే ఇటు వంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, సామాజిక సేవలో బిఎన్ఆర్ ట్రస్ట్ చురుకుగా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.


దేవరయాంజాల్‌లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

# రమేశ్‌కు మున్సిపల్ కాంగ్రెస్ సారథ్యం



**శామీర్‌పేట, డిసెంబరు 23, ప్రభాతవార్త :** అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంను మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆమోదిస్తూ ఉత్తర్వులను జారీ చేసి ప్రకటించారు. మంగళవారం ఆయనతో పాటు మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం పేర్లను డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ప్రకటించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా తుంకి రమేశ్ (మజీద్‌పూర్), ఉపాధ్యక్షులుగా భూమిరెడ్డి నవీన్‌రెడ్డి (మురహరిపల్లి), ముద్దం సుధాకర్‌రెడ్డి(అలియాబాద్), సిరిసాదుల శంకర్ (లాల్‌గడిమలక్‌పేట్), చాట్లపల్లి నర్సింగ్‌రావు (లాల్‌గడిమలక్‌పేట్), కొమ్ము వినోద్ (యాడారం), ప్రధాన కార్యదర్శులుగా కంఠం కృష్ణారెడ్డి(అలియాబాద్), యాంజాల శశిధర్‌రెడ్డి(యాడారం), చిలుగూరి మల్లేశ్(లాల్‌గడిమలక్‌పేట్), కార్యదర్శిలుగా నేమూరి అర్జున్‌గౌడ్(లాల్‌గడిమలక్‌పేట్), ముద్దపురం కృష్ణగౌడ్, మిగతా 2లో

# జన్మభూమిపై మమకారం- చదువుల తల్లికి మణిహారం

- అమెరికాలో స్థిరపడినా పుట్టిన ఊరును మరవని కొర్రెముల యువత
- జడ్పీ పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణానికి నిధులు
- గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు
- మరింతమంది స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఉన్నత శిఖరాలకు ఎదిగిన యువత అమెరికాలో సెటిల్ అయి పుట్టి పెరిగిన ఊరుకు ఎంతో కొంత సేవ చేయాలని సంకల్పం తీసుకోవడం గొప్ప విషయమని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల కొర్రెముల గ్రామంలోని జడ్పీ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్‌ను ఎమ్మెల్యే పాల్గొని మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. కొర్రెముల గ్రామానికి బైనగారి నరేశ్ అమెరికాలో సెటిల్ అయి తాను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేయడానికి టీటీఏ తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో కొర్రెముల ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో డైనింగ్ హాలు ఏర్పాటు, మక్త గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు.
టీటీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి చెందిన యువత తాము పుట్టి పెరిగిన ఊరు రుణం తీర్చుకోవడానికి పేద విద్యార్థులు చదివే పాఠశాలను అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. టీటీఏ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆలయరించాయి. ఈ కార్యక్రమంలో టీటీఏ అధ్యక్షుడు ఎం. నవీన్‌రెడ్డి, సభ్యులు బైనగారి నరేశ్‌తో పాటు వారి తల్లితండ్రులు నాగభూషణం, పద్మావతి, శ్రీకాంత్, పల్లవి, బీఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, పన్నాల కొండల్ రెడ్డి, డి. బిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్‌లు ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, బైరు రాములు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


డైనింగ్‌హాలుకు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం


క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎస్‌పి స్నేహా మెహ్రా

# అందరివాళ్లుగా ఉంటాం

## పోలీస్ శాఖ ఒక కుటుంబం వంటిది - అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తాం

### క్రిస్మస్ వేడుకల్లో ఎస్‌పి స్నేహా మెహ్రా

**వికారాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** జిల్లా ఎస్‌పి కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకల ు నిర్వహించారు. ఎస్పీ స్నేహమెహ్రా ముఖ్యతిథిగా హాజరై క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రేమకు, శాంతికి, కరుణకు చిహ్నామని అన్నారు. అన్ని మతాలు సమాజంలో సోదరభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పోలీస్ శాఖ అనేది ఒక కుటుంబం వంటిదని, అన్ని మతాల పండుగల ు సమానంగా గౌరవిస్తూ ఇలాంటి వేడుకలు జరుపుకోవడం వల్ల సిబ్బందిలో పని ఒత్తిడి తగ్గి, మానసిక ఉల్లాసం, ఐక్యత పెరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలందరూ మతసా మరస్యాన్ని పాటిస్తూ పండుగల ు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్లు రెవెరెండ్ పవన్, జాన్ పాల్గొని జిల్లా పోలీసుల సంక్షేమం కోసం, శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్‌పి శ్రీనివాసులు, డిటిసి డిఎస్‌పి జానయ్య, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, ఏఓ ఖజామోహినోద్దీన్, సీఐలు, ఆర్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# జాలి లేని దేవుడా... దారి చూపుమా

## తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన అన్నదమ్ములు



**నందిగామ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** దేవుడా..మేం ఏంపాపం చేశామని మాకు అమ్మా నాన్నలను దూరం చేశావని భగవంతుణ్ణి ఆ పసిమొగ్గలు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఊహ తెలియని పసి మొగ్గలు తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన అభినయ్ రెడ్డి, అక్షయ్ రెడ్డి పసిపిల్లల దీన గాథ చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెడుతున్నారు. నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన కంకంటి జగన్ రెడ్డి, సునీత దంపతులు వ్యవసాయ రైతు రైతు కుటుంబానికి చెందిన వారు. వీరికి ఇద్దరు కుమారులు అభినయ్ రెడ్డి (13) మిగతా 2లో

# హరిహర సుతుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

## పూజల్లో పాల్గొన్న సర్పంచ్ బుగ్గ సాలయ్య

## అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిన బుగ్గోనిగూడ

**నందిగామ, డిసెంబరు 23, ప్రభాతవార్త:** హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజ లందరిపై ఉండాలని బుగ్గోనిగూడ సర్పంచ్ బుగ్గ సాలయ్య అయ్యప్పను వేడుకున్నారు. మంగళ వారం నందిగామ మండలం బుగ్గోని గూడలో బుగ్గ అంజయ్య కుమారుడు బన్నీ కన్నె స్వామి ఇంట్లో అయ్యప్ప స్వామి చిత్రపటానికి గురుస్వామి బుయ్యని మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. అయ్యప్ప శరణు ఘోషతో బుగ్గోనిగూడ పరిసరాలు మారు మ్రోగాయి...అయ్యప్ప స్వామి దేవాలయంలో..నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ పూజల్లో బుగ్గ యాదయ్య, బుగ్గ నరసింహులు, బుగ్గ నరేష్, బుగ్గ అనిల్, బుగ్గ శంకర్, బుగ్గ యాదయ్య, బుగ్గ ప్రభాకర్, గొల్ల రామచంద్రి, బుగ్గ భాస్కర్, రావులపల్లి శేఖర్, బుగ్గ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బుగ్గనిగుడలో అయ్యప్ప పూజలో పాల్గొన్న సర్పంచ్ సాలయ్య.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

## తహసీల్దార్....

**కొందుర్గు , డిసెంబరు 23, ప్రభాతవార్త:** దివ్యంగ విద్యార్థులు మంచిగాచదువుకొని అన్ని రంగాలలో రాణించాలని స్థానిక తాహా సిల్దార్ అజం అలీ కోరారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని మండల్ రిసోర్స్ భవనంలో దివ్యాంగుల హక్కులు, సాధికారత,సమాన అవకాశాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ, ఉపాధి,ఉద్యోగ,వైద్య పథకాలను అమలు చేస్తున్నా యని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రద్ధతో చదివి మంచి ఉద్యోగాలు సంపాదించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. మండల విద్యాధికారిణి గాయత్రిదేవి మాట్లాడుతూ దివ్యాంగులను సమాజంలో ప్రజలందరూ మంచిగా గుర్తిస్తున్నారని, ఎక్కడా చిన్న చూపు చూడడం లేదని అన్నారు. దివ్యాంగులకు ఉద్యోగాలు కూడా తొందరగా వస్తున్నాయని అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్, మండల పరిషత్ సూపరింటెండెంట్ గణపతి, ప్రత్యేక విద్యా బోధకులు అమర్ సింగ్, సుజాత, మండల ఐ.ఆర్. పి.జయమ్మ తోపాటు మండల పరిషత్ సిబ్బంది,దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



# పశువులను పోషించే ప్రతి రైతు జీవాలకు నట్టల మందు ఇవ్వాలి

## సర్పంచ్ చంద్రభూపాల్ రావు

**కుల్కచర్ల , డిసెంబరు 23, ప్రభాతవార్త:** పశువుల పోషించే ప్రతి రైతు జీవాలకు నట్టల మందు వాడలని మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు, సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు.మంగళవారం మండల పరిధిలోనిముజాహిద్‌పూర్ గ్రామంలో పశు వైద్యఅధికారితో కలిసి గ్రామంలో ఉన్న మేకలకు నట్టల మందు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల మెదలవుతుందని పశువులుఉన్న ప్రతి రైతు నట్టల మందును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజు, ఉప సర్పంచ్ బోళ్ల భావాని,భీమయ్య,వార్డు సభ్యులు షర్ఫదీన్, రాములు, నాయకులు వెంకట్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మేకలకు నట్టల మందు అందజేస్తున్న సర్పంచ్, మరియు నేతలు

# ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**కుల్కచర్ల , డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులర్ చేసి ఆశా క్యాకర్తల కనీస వేసనాన్ని రూ. 26 వేలకు పెంచాలనిడిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలపై అధికారుల వేధింపులు, ఆపాలని సూచించారు. ప్రసూతి సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు. ప్రసూతి సెలవులు. ప్రమాద భీమా సదుపాయాలు, కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా కార్యకర్తలు

## స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ..

# భారత రాజ్యాంగం పుస్తకాల పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 23, ప్రభాత వార్త:** ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పుస్తకాలను ఇంటింటికి పంపిణీ చేయడం హర్షణీయమని బిజెపి ఎస్‌టీ మెర్చా జాతీయ నాయకులు నానావత్ బిక్కునాథ్ నాయక్ అన్నారు. పోచారం సర్కిల్ అన్నోజిగూడలో మంగళవారం స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధి యాదగిరి బిజెపి నాయకులకు భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు బిక్కునాయక్ మాట్లాడుతూ ప్రజలను మార్పు దిశగా 76 వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండాలని పుస్తకాలను పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ల యాదగిరి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోచారం సర్కిల్ బిజెపి అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, బిఆర్ఎస్ నాయకుడు నర్రీ కాశయ్య, బిజెపి నాయకులు కిషన్ నాయక్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మార్వాడి మంచ్, రాజస్థానీ మహిళా మండలి

## ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

**పెద్దేముల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామంలో చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మార్వాడి యువమంచ్, రాజస్థానీ మహిళా మండలి ఆధ్వర్యంలో సుమారు 65మంది వృద్దులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆల్ ఇండియా మార్వాడి యువమంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సారదా మాట్లాడుతూ.. వృద్దుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గత 40 సంవత్సరాల నుండి వివిద పాఠశాలలకు, వివిద గ్రామాలకు, తండాలకు, విద్యా, వైద్యముతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరు మానవతా దృక్పదంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యమ్రంలో గ్రామ సర్పంచ్ బాలరాజు, ఉప సర్పంచ్ తోపాజీ బాలరాజు, సోషల్ వర్కర్ కెవిఎం వెంకట్, మహేష్, మంచ్ అధ్యక్షులు అనిల్ సార్డా, కోశాధికారి అరుణ్ సార్డా, జాతీయ కార్యదర్శి రోహిత్ అగర్వాల్, రాజస్థాని మహిళా మండలి అధ్యక్షురాలు కిరణ్ సార్డా, కార్యదర్శి వర్ష సార్డా, కోశాధికారి కల్పన రాతి, సహాయ కార్యదర్శి రాధిక సార్డా తదితరులు పాల్గొన్నారు.





దుప్పట్లు పంపిణీ చేస్తున్న మంచ్, మహిళా మండలి ప్రతినిధులు

# వైకుంఠ ఏకాదశి సందర్బంగా ఆలయానికి రంగులు

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా జానంపేట శ్రీ లక్షి ్మ వెంకటేశ్వర దేవాలయానికి ఉత్తర దర్శనము లో భాగంగా ఉత్తర దిశ దర్శనము ప్రత్యేక ఉత్తర దిశ కు ఏర్పాటు చేసిన శంకు చక్ర మరియు హనుమాన్ గరుడ విగ్రహాలకు పెయింటింగ్ పరిగి రోడ్డులో ఏసియాన్ పెయింట్స్ ప్రొపెటర్ రాహుల్ శర్మ దాతగా వచ్చి పూర్తిగా కలర్స్ వేయడానికి ముందుకు వచ్చారు ఇందులో భాగంగా సాయి ఇశ్వర్ రెడ్డి, భూపాల్ ఒగ్గు కిషోర్ ఎంసాని శ్రీనివాస్ తోకల దామోదర్ రెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి రంగులు వేస్తున్న దృశ్యం

# శ్రీ రంగనాథ స్వామి హుండీ ఆదాయం రూ. 2.65లక్షలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 23, ప్రభాత వార్త:** పోచారం సర్కిల్ యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ హుండీ లెక్కింపు గట్టి బందోబస్తు మధ్యన మంగళవారం జరిగింది. ఆలయ హుండీ ఆదాయం రెండు లక్షల 64 వేల 873 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. భాగ్యలక్ష్మీ తెలిపారు. ఆలయ హుండీని ఎట్టకేలకు 8 నెలల తర్వాత ఆలయ ఈవో భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, పోలీసుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. హుండీ లెక్కింపు తర్వాత ఆలయానికి భక్తులు హుండీలో వేసిన కానుకలు రెండు లక్షల 64 వేల 873 రూపాయలు లభించినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోక్కా ప్రభాకర్‌రెడ్డి, గ్రామ నాయకులు నర్రీ కాశయ్య, పి. రాజేశ్, ఆర్. పద్మరావు, అశోక్, దేవాదయ సిబ్బంది పాల్గొన్నారు.

**ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి వేడుకలు**

యంనంపేట్‌లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ప్రతియేటా మాదిరిగానే ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో భాగ్యలక్ష్మి తెలిపారు. తెల్లవారు జామున మూడున్నర గంటలకు స్వామి వారికి అభిషేక పూజలు, ఐదు గంటలకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తామని ఈవో పేర్కొన్నారు. ముక్కోటి ఏకాదశ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈవో కోరారు.



యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవాలయ హుండీ నగదును లెక్కింపు చేస్తున్న ఆలయ సిబ్బంది, గ్రామస్తులు.

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా రామానుజన్ జయంతి

**కొత్తూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:** గణిత పితామహుడు డాక్టర్ శ్రీనివాస రామానుజన్ అని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దివ్య అన్నారు. డాక్టర్ శ్రీనివాస రామానుజన్ జయంతి దినోత్సవాన్ని మంగళవారం కొత్తూరు గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వారం రోజులపాటు కష్టపడి తమ తమ నైపుణ్యంతో తయారు చేసిన సుమారు 30గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. చిన్నపాటి గణిత ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసి, గణిత సమస్యలను సూత్రాల ద్వారా అవలీలగా పరిష్కరించే విధానాన్ని ప్రాజెక్టుల రూపంలో వివరంగా వివరించడం అందరినీ ఆకట్టుకుంది.ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన ప్రిన్సిపల్ దివ్య మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాలలో అద్భుతమైన ప్రతిభ కలిగి ఉన్నారని ప్రశంసించారు. డాక్టర్ శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. కృషి, పట్టుదల ఉంటే ఎంతటి క్లిష్టమైన సమస్యనైనా సులభంగా పరిష్కరించవచ్చని డాక్టర్ రామానుజన్ తన జీవితంతో ప్రపంచానికి తెలియజేశారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గణిత ఉపాధ్యాయులు విజయ్, నర్మద, సవిత చేసిన కృషి అమోఘమని ప్రిన్సిపల్ దివ్య ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు గురుకుల పాఠశాలలో పలు ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

# బిషప్‌ను కలిసిన ఎం.ఆర్.సి.ఎచ్ పూర్వ విద్యార్థులు

**మొయినాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మొయినాబాద్ జిల్లా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన హైద్రాబాద్ రీజినల్ కాన్ఫిరెన్స్ బిషప్ ఏ.సిమియోన్‌ను ట్రెజరర్ డి. రాజును మర్యాదపూర్వకంగా కలిసారు, ఈ సందర్బంగా వారు బిషప్‌తో మాట్లాడుతూ మెథోడిస్ట్ పాఠశాలలో మాకు ఉచ్చితంగా ఉన్నతమైన నాణ్యమైన విద్యను అందించి నందువల్లనే మేము ఈ రోజు సమాజంలో, సంఘంలో గౌరవంగా బ్రతుకుతున్నామని, మాకు తోచిన సహాయం సంఘానికి, సమాజానికి అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ మెథోడిస్ట్ సంఘం పట్ల, మీరు చూపించే ఆసక్తిని చూసి ముచ్చటేస్తుందన్నారు. వారికోసం ప్రార్థించి మెథోడిస్ట పూర్వ విద్యార్థులంతా కలిసి సంస్థ ఆస్తులను రక్షించడంలో ముందు వరుసలో ఉన్నామని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, చిల్కూర్ కాడిగళ్ల రాజు, ప్రేమ్‌కుమార్, ఆర్ఈబి.ప్రవీణ్, ఎల్. ప్రసాద్, బిషప్ క్యాబినెట్ మెంబర్ భాస్కర్, మాజి లేలీడర్ పత్తి ప్రవీణ్, జాన్, ప్రభుచరణ్, కర్రోళ్ల శ్రీధర్ తధితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన

## గ్రామమంతా పండుగ వాతావరణం

**కొడంగల్,డిసెంబరు 23,ప్రభాతవార్త :** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట గ్రామంలో మంగళవారం గ్రామదేవత పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.ఉదయం నుండి అమ్మవారి ఆలయం ముందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చరణలతో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన చేశారు.గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.గ్రామంలో మహిళలు తలపై బోనాలతో అమ్మవారి అలయానికి చేరుకొని నైవేద్యాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయం చుట్టూ ప్రదక్షిణలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక ఆలయం నిర్మించి అమ్మవారిని ప్రతిష్టించడం గ్రామమంతా మహిళలు,రైతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



గుండ్లకుంటలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన



గ్రామంలో బోనాలతో మహిళల ఊరేగింపు

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

## ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ కోఆర్డినేటర్ పద్మ

**షాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ నిస్తున్నట్లు సంస్థ కోఆర్డినేటర్ కె పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు కనీస విద్యార్హతలు పదవ తరగతి ఉత్తీర్ణత పొంది, 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులన్నారు. శిక్షణ కాలం 45 రోజులు ఉంటుందని, ఇందులో ఫోర్ వీలర్, అసిస్టెంట్ కార్ మెకానిక్, షోరూమ్ పోస్ట్, ఫుడ్ ప్రొడక్షన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9849416408ను సంప్రదించాలని తెలిపారు.



ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ కోఆర్డినేటర్ కె పద్మ

# వ్యవసాయం పవిత్రమైన వృత్తి

## -ఘనంగా జాతీయ రైతు దినోత్సవం వేడుకలు

**రంగారెడ్డి జిల్లా డిసెంబరు23,ప్రభాతవార్త :** ఐసీఏఆర్–జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ (నార్మ్) వారి ఆధ్వర్యంలో కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో జాతీయ కిసాన్ దివస్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. రామసుబ్రమణియన్, డైరెక్టర్ ఇన్‌ఛార్జ్, నార్మ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయం ఒక పవిత్రమైన వృత్తి అని, రైతులందరూ ప్రాణప్రధాతలే ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా నార్మ్ శాస్త్రవేత్తలు డా. ఆర్. వెంకట కుమార్, డా. పి. వెంకటేశన్లు మాటా డుతూ, రైతుల ఐక్యత, మార్కెట్ అనుసంధానం, విలువ జోడింపు ద్వారా వ్యవసాయ రంగాన్ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మరియు సుస్థిర వ్యవసాయ విధానాలను ప్రోత్సహిస్తూ రైతులను శక్తివంతులను చేయడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని వారు తెలిపారు. రైతుల సంక్షేమమే దేశ అభివృద్ధికి మూలమని వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో విశ్వేషగా కొనసాగుతున్న రైతులను గుర్తించి సన్మానించారు. ముఖ్యంగా కూరగాయలు మరియు వరి సాగులో ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులు ఎశమోని అంజయ్య, గుండెమోని కృష్ణయ్య, లీదీ షరీఫ్, యాచారం అంజిరెడ్డి, ఎశమోని బాలరాజు మరియు గుండెమోని పర్వతాలు లను అతిథులు ఘనంగా సత్కరించారు. అలాగే రైతుల ఆదాయం పెంపుదల, పోషక భద్రత లక్ష ్యంగా ఇన్సులిన్, మల్టీవిటమిన్ మరియు రేడియా మొక్కలను రైతులకు పంపిణీ చేసి వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నార్మ్ సంస్థకు చెందిన అనీజ గుత్తికొండ, రవి, సావిత్రి మురళి, శ్రీనివాసరావు,మురహరి, నారాయణ, కళ్యాణి, రజిత మరియు కుమారి స్నేహిత అదేవిధంగా గ్రామ సర్పంచ్ బాసు నాయక్, ఉప సర్పంచ్ యాదయ్య మరియు కార్యదర్శి ఖాజా బేగం తదితరులు పాల్గొన్నారు.



సిద్ధాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,గ్రామస్తులు



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

# పాలనలో ప్రజల మనస్సులను గెలవాలి

## -బిజెపి నేత తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, డిసెంబరు23, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులు ప్రజాకాంక్ష మేరకు పాలన కొనసాగించి ప్రజల మనస్సులను గెలుచుకోవాలని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు, బిజెపి నేత తల్లోజు ఆచారి అన్నారు. గెలుపు బాధ్యతను మరింత పెంచుతుందని, అహం, స్వార్థం ప్రక్కన పెట్టి ప్రజల కొరకు నిరంతరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు మంగళవారం ఆత్మీయ సన్మాన సభ నిర్వహించి ప్రత్యేకంగా సన్మానించారు. ఆమనగల్లు పట్టణంలోని ట్రిబుల్‌ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్మానసభలో 14 మంది సర్పంచులు,35 మంది ఉప సర్పంచులు, 310 మంది వార్డు సభ్యులకు బిజెపి నేత ఆచారి, నాగర్‌కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు నరేందర్‌రావు, జిల్లా ఇంఛార్జీ కెవిఎల్ఎన్‌రెడ్డి రాజుల చేతుల మీదుగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు ఆచారి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలఅభివృద్ధికి పాటుపడాలన్నారు. సుధీర్ఘకాలంగా వేధిస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషించుకోవాలని సూచించారు. నిస్వార్థంతో ప్రజల కోసం పనిచేసే నాయకులకు చిరకాలం భవిష్యత్తు ఉంటుందన్నారు. గ్రామాలలో ప్రగతి సాధించేందుకు ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బాధ్యతనెరిగి సత్ప్రవర్తనతో ఇతరులకు ఆదర్శంగా పాలన అందించాలని ఆచారి తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు బాధ్యత స్వీకరించాలన్నారు. ఇప్పుడు అందించే మంచి పాలనతో రాబోవు రోజుల్లో జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు దోహదపడాలని వారు పిలుపునిచ్చారు. గెలిపించేందుకు కార్యక్రమంలో ఆమనగల్లు మండల పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను, పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, నాయకులు చెక్కల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, శ్రీకాంత్‌సింగ్, తల్లోజు విజయ్‌కృష్ణ తదితరులు ఉన్నారు.

# గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కింది

## మోత్కుపల్లి సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ

**కోట్‌పల్లి, డిసెంబరు23, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా సర్పంచుగా ఎన్నికైన బైండ్ల అమృతమ్మ నారాయణ అన్నారు. మంగళవారంనాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అమె మాట్లాడారు. తన గ్రామ ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపిటిసిగా పోటీ చేయడం జరిగిందని స్వల్పఓట్లతో ఓటమి పాలయ్యామన్నారు. ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో యువత మరియు గ్రామస్తులు అందరూ ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీ నుంచి సర్పంచు అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 61, ఓట్ల మెజార్టీతో గెలుపొందామన్నారు. ఈ అవకాశం ఇచ్చిన గ్రామస్థులకు అందరికీ ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. గ్రామ ప్రజలకు నమ్మకాన్ని కాపాడుకుంటూ, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు అవసరమైన సేవలు, పేర్కొన్నారు.



మోత్కుపల్లి గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ,

# మౌలిక వసతులకు ప్రాధాన్యత

## - వార్డు సభ్యులకు దిశానిర్దేశంప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

## - అభివృద్ధే లక్ష్యం దయానంద్

**కొత్తూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త;** కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దయానంద్ గుప్తా, పాలకవర్గ సభ్యులకు గ్రామ అభివృద్ధే లక్ష ్యంగా పనిచేద్దామని నూతన వార్డు సభ్యులకు ప్రత్యేక సందేశం ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ప్రజల సహకారంతో పార్టీలకు అతీతంగా, చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, త్రాగు నీరు, వీధి దీపాలు, రహదారులు, పాఠశాలలు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి అనేది ఒక్కరి వల్ల సాధ్యమయ్యే పని కాదని, సర్పంచ్, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి సహాయ సహకారాలతో గూడూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ దయానంద్ గుప్తా ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ఐక్యత, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగితే గూడూరు గ్రామం జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేసిన సర్పంచ్ ,పాలకవర్గ సభ్యులు

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

**జిల్లేడు చౌదరిగూడ, డిసెంబరు 23,ప్రభాత వార్త:** కొందుర్గ్ చౌదరి గూడ మండలాల్లో స్థానిక ఎన్నికలలో గెలు పొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఎమ్మార్పీఎస్ ఆధ్వ ర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వ హించారు..ఈ సంద ర్భంగా గెలుపొందిన సర్పంచ్ మాట్లా డుతూ.. మాపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లపుడు రుణపడి ఉంటామని అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు..అలాగే గ్రామాల్లో అన్ని కులాలకు సంబంధించి కమ్యూనిటీహాల్‌లు ఏర్పాటు చేస్తామని, మాదిగ సోదరుల అభివృద్ధికి మా వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. అనంతరఒ

**..ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ**

మాట్లాడుతూ.. మాదిగ సోదరుల అభివృద్ధి కోసం ఎమ్మార్పీఎస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు..స్థానిక ఎన్నికలలో గెలిచిన మాదిగ సోదరులు తమ గ్రామ అభివృద్ధితో పాటు మాదిగ అభివృద్ధి తోడ్పడాలని కోరారు అనంతరం గెలుపొందిన మాదిగ సర్పంచ్ ఉప సర్పంచ్ లను శాలువ, తో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో గొర్లకాడి శ్రీనివాస్ మాదిగ, బుడ్డానోళ్ళ ఆనంద్ మాదిగ, ఆనేగాళ్ళ నర్సిములు మాదిగ, మొగిలిద్దా సిద్దు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన రష్యా పశు వైద్యుల బృందం

**పశువుల విక్రయాలు, మార్కెట్ వ్యవస్థ, పశుమాంస ఎగుమతుల కోసం నాణ్యతను పరిశీలించిన బృందం**
**రష్యా పశువైద్యులకు మార్కెట్ వివరాలను అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి**

**షాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ ను రష్యా పశువైద్యుల బృందం బుధవారం సందర్శించింది. బృందానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్లో పశువుల క్రయవిక్రయాలు, మార్కెట్ వ్యవస్థ, తదితర వాటి వివరాలను తెలియపరిచారు. బృందం సభ్యులు ఆల్ కబీర్ లాంటి పశు మాంస కంపెనీలతో కలిసి ఇక్కడి నుండి పశు మాంసాన్ని ఎగుమతి చేసేందుకు నాణ్యతను గమనించారు. మండలంలోని పశువులకు అందిస్తున్న వైద్య సేవలు, పశువుల నాణ్యత తదితర వాటిని పరిశీలించారు. అనంతరం షాబాద్ పశువుల ఆసుపత్రిని సందర్శించి పశువైద్యులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, రష్యా పశువైద్య బృందం సభ్యులు, ఆల్ కబీర్ కంపెనీ పశు వైద్య సిబ్బంది, రేగడి దోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ నగర్ మార్కెట్ యార్డును సందర్శించిన రష్యా పశువైద్యుల బృందం

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం

**నూతన సంవత్సరం వేడుకలను పోలీసుల అనుమతులతో జరుపుకోవాలి**

**కీసర, డిసెంబరు 23, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం వేడుకలను పోలీసుల అనుమతులతో జరుపుకోవాలని సిఐ ఆర్కపల్లి ఆంజనేయులు కోరారు. నూతన సంవత్సరం 2026 వేడుకల సందర్భంగా మంగళవారం రాచకొండ పోలీస్ కమీషనరేట్ ఆదేశాల మేరకు కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫామ్ హౌస్ యజమానులు, ఈవెంట్ నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫామ్ హౌస్‌లు అద్దెకు ఇచ్చేటప్పుడు తప్పనిసరిగా పోలీస్, ఫైర్, ట్రాఫిక్, ఎక్సైజ్ అనుమతులు పొందాలన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణ, అగ్ని మాపక భద్రత, సిసి టివి నిఘా, సెక్యూరిటీ ఏర్పాట్లు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. డిజె వాడకం లేదని ఎవరైనా డిజె వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లు, అక్రమ మద్యం, డ్రగ్స్, హుక్కా వంటి కార్యక్రలాపాలకు అనుమతులు ఇవ్వరాదని హెచ్చరించారు. నిబందనలు ఉల్లంగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫామ్‌హౌస్‌లు బుక్ చేసుకోవడానికి ముందు అన్ని అనుమతులు ఉన్నాయా తనిఖీ చేయాలన్నారు. అనుమతించిన సామర్థ్యానికి మించి ఈవెంట్లు నిర్వహించరాదన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని, వాహనం నడుపుతున్నప్పుడు వాహనం నడుపరాదన్నారు. శబ్ద కాలుష్య నియమాలను పాటించాలన్నారు. ఫైర్ క్రాకర్స్, ఓపెన్ ఫ్లేమ్స్ వాడరాదన్నారు. ఏమైనా అక్రమ కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని అన్నారు. స్వయం రక్షణ కోసం స్నేహితులు, కుటుంబ సభ్యులతో వెళ్లడం మంచిదన్నారు. మైనర్లను తల్లిదండ్రుల పర్యవేక్షణలో చేర్చాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్ని మాపక, వైద్యసిబ్బంది, అత్యతసర నెంబర్లనలు గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడడానికి పోలీస్ శాఖకు అందరూ సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మణ్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కీసర పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిఐ ఆంజనేయులు

# ఆన్‌లైన్ ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ మోసాలపై జాగ్రత్త

**-మోమిన్ పేట్ సిఐ వెంకట్**

**మోమిన్‌పేట్, డిసెంబర్ 23, ప్రభాతవార్తః** మోమిన్ పేట్ సర్కిల్ పరిధిలోని మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబుపేట్ పోలీస్ స్టేషన్‌ల పరిధి ప్రజలు ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ మోసాల పట్ల జాగ్రత్త వహించి, అప్రమత్తంగా ఉండాలని సీఐ వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతు ఇటీవల కాలంలో సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపులద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని, మోసగాళ్లు క్రిప్టోకరెన్సీ, ఫారెక్స్ ట్రేడింగ్, స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్లలో తక్కువ సమయంలో అధిక లేదా గ్యారంటీ లాభాలు ఇస్తాయని నమ్మించి, నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌లు, ట్రేడింగ్ డాష్‌బోర్డుల ద్వారా నకిలీ లాభాలు చూపిస్తూ ప్రజల ు మరిన్ని పెట్టుబడులు పెట్టేలా మోసం చేస్తున్నారని అన్నారు. ఇటీవల దేశస్థాయిలో జరిగిన ఒక విషాదకర ఘటన ఈ మోసాల తీవ్రత ను స్పష్టంగా తెలిపారు. మాజీ ఐపీఎస్ అధికారి ఒకరు వాట్సాప్ ఆధారి పెట్టుబడి మోసానికి గురై ఏకంగా రూ. 8 కోట్లకు పైగా నష్టం చవిచూసి, తీవ్రమైన మానసిక ఒత్తిడికిలోనై ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రజలందరికీ ఒక హెచ్చరికగా పరిగ ణించాలి. ఇది ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు ఎంత ప్రమాదకరమె_నవో తెలియజేస్తోంది. సోషల్ మీడియా ద్వారా తెలియనివ్యక్తులు ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌లుగా పరిచయం కావడం, మొదట తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టించి నమ్మకం కలిగించడం, నకిలీ ప్లాట్‌ఫారమ్‌లలో తప్పుడు లాభాలు చూపించడం, డబ్బు విత్‌డ్రా చేయాలంటే టాక్స్, ఫీజులు, కంప్లయెన్స్ చార్జీల పేరుతో మరిన్ని చెల్లింపులు అడగడం వంటివి, డబ్బు ఇవ్వకపోతే అకౌంట్ ఫ్రీజ్ లేదా లీగల్ యాక్షన్ అంటూ బెదిరింపులు, చివరకు బాధితుడికి ఒక్క రూపాయి కూడా తిరిగి రాకపోవడం ప్రజలకు ముఖ్యమైన సూచనలు తెలుసుకోవాలి.

పెట్టుబడి చేసే ముందు తప్పనిసరిగా ధృవీకరించండి, ఎస్ఇబీఐ లో రిజిస్ట్రేషన్ లేని ప్లాట్‌ఫారమ్‌లు, అడ్వైజర్‌ల ు ఎట్టి పరిస్థితుల్లో నా నమ్మవద్దు. గ్యారంటీ లాభాలు అనే మాట ను నమ్మవద్దు, నిజమైన పెట్టుబడుల్లో ఎల్లప్పుడూ రిస్క్ ఉంటుంది. బ్యాంక్ వివరాలు, ఓటీపి, యూపిఐ, ఓటీపి, పిన్ నెంబర్ ల ు ఎవరితో నా పంచుకోవద్దు. విత్‌డ్రాయల్ కోసం అదనపు ఫీజులు అడిగితే వెంటనే అప్రమత్తం అవ్వాలి నిజమైన ట్రేడింగ్ కంపెనీలు ఎప్పుడూ ఇలా డబ్బు అడగవు. నకిలీ యాప్‌లు / వెబ్‌సైట్ల ు గుర్తించండి, అసాధారణ లాభాలు చూపించడం, విత్‌డ్రాయల్ ఆలస్యం చేయడం ముఖ్యమైన హెచ్చరికలు. బెదిరింపులకులోనవ్వకండి భయ పెట్టి డబ్బు వసూలు చేయడమే మోసగాళ్ల లక్ష్యం. మోసం జరిగితే వెంటనే 1930, కు ఫిర్యాదు చేయండి. నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్, కాబట్టి మోమిన్‌పేట్ సర్కిల్ పరిధిలోని ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసాలకు గురికాకుండా కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ఆన్‌లైన్‌లో వచ్చే అ ు మానాస్పద పెట్టుబడి ఆఫర్ల ు దూరంగా ఉంచడం ద్వారానే ఈ మోసాల ు నివారించవచ్చుని సూచించారు.


సిఐ వెంకట్

# రాబోయే తరాలకు మార్గదర్శి సజ్జల విశ్వేశ్వర్

**..వరల్డ్ ఎడ్యుకేషన్ కాన్క్లేవ్ 2025లో ఇండియన్ హైట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల విశ్వేశ్వర్‌కు గౌరవం**
**..ఎడ్యుకేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రధానం**

**షాద్‌నగర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** వరల్డ్ ఎడ్యుకేషన్ రంగంలో వినూత్న ఆలోచనలు, ఆధునిక దృక్పథంతో ప్రత్యేక గుర్తింపు సాధించిన షాద్‌నగర్ ఇండియన్ హైట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల విశ్వేశ్వర్ ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కృతులయ్యారు. గ్లోబల్ ట్రయంఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులోని వివంటలో నిర్వ హించిన ప్రపంచ విద్యా కాన్క్లేవ్–2025 సందర్భంగా ఆయనకు ఎడ్యుకేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ప్రభుత్వ జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ మొహమ్మద్ రఫీ పాషా, శ్రీ ఎ. పద్మ కుమార్ డిఐజిపి సిఆర్పిఎఫ్ చేతుల మీదుగా సర్టిఫికేట్ ఆఫ్ రికగ్నిషన్‌తో పాటు అవార్డును అందుకున్నారు. విద్యా రంగంలో సజ్జల విశ్వేశ్వర్ ప్రవేశపెట్టిన వినూత్న విధానాలు, ఆధునిక విద్యా వ్యవస్థల అమలు, ప్రభావవంతమైన నాయకత్వ లక్షణాలు, విద్యాభివృద్ధికి ఆయన చేసిన నిరంతర కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని ప్రధానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజానికి నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన చూపుతున్న అంకితభావం, విద్యార్థుల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే విధానం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. ప్రపంచ విద్యా కాన్క్లేవ్‌లో విద్యా రంగ భవిష్యత్ ధోరణులు, ఆవిష్కరణలు, నాయకత్వం, విద్యా సంస్థల మధ్య సహకారం వంటి అంశాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిగాయి. ఈ వేదికపై లభించిన అవార్డు సజ్జల విశ్వేశ్వర్ విద్యా ప్రయాణానికి మరో కీలక గుర్తింపుగా నిలిచింది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విద్యా రంగానికి ఆయన ఆదర్శంగా నిలుస్తారని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు ఆయనను అభినందిస్తూ, ఆయన సేవలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షి ంచారు.



సజ్జల విశ్వేశ్వర్ ను సత్కరిస్తున్న దృశ్యం

## హిందూ యువకుడి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**కొడంగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడైన దీప్‌చంద్‌ను అమానుషంగా హింసించి హత్య చేసినటువంటి సంఘటనకు నిరసనగా కొడంగల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో వివిధ హిందూ సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిచారు. రోజురోజుకు బంగ్లాదేశ్‌లో హిందువులపైన జరుగుతున్నటువంటి అరాచకాలు వెంటనే ఆపాలని, వారి యొక్క మనప్రాణాలకు అక్కడి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో హెచ్చరించారు. ఇట్టి దాడులను అపుటకు భారత ప్రభుత్వం కూడా గట్టి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందువాహని, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్, తపస్ సంఘాల నాయకులతో పాటు పట్టణవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


కొడంగల్‌లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

## సర్పంచ్ హన్మయ్య చొరవతో తీరనున్న నీటి సమస్య

**సంగాయపల్లిలో స్వంత నిధులతో నూతన బోరు ఏర్పాటు**

**కొడంగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని సంగాయపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ హన్మయ్య చొరవతో తాగునీటి సమస్య తీరనుంది. గతకొంత కాలంగా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిన క్రమంలో సర్పంచ్ స్పందించి తన స్వంత నిధులతో నూతన బోరు మోటర్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం తన స్వంత నిధులు రూ. 65వేల ఖర్చుతో గ్రామంలోని పాఠశాల ముందు తాగునీటి సౌకర్యార్థం బోరు మోటర్‌ను అందించారు. సర్పంచ్ హన్మయ్య చొరవతో తాగునీటి సమస్య తీరనుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజి, పంచాయతీ కార్యదర్శి వసీం, మాజీ సర్పంచ్ భీమయ్య తదితరులున్నారు.


సంగాయపల్లిలో నూతన బోరుమోటర్‌ను ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ హన్మయ్య

## గర్బిణీల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**..మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త**

గర్బిణీ స్త్రీల విషయంలో వైద్య సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, హై రిస్క్ ఉన్న గర్బదారణ కేసులను ముందుగా గుర్తించాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో జిల్లాలో ఇటీవల నమోదు అయిన 3మాతృ మరణాలపై గల కారణాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాతృ మరణాలకు గల కారణాలపై సమగ్రంగా విశ్లేషణ చేశారు. గాజుల రామారం యుపిహెచ్‌సి, నారపల్లి పిహెచ్‌సి, చర్లపల్లి యుపిహెచ్‌సి పరిధిలోని మెడికల్ ఆఫీసర్ల, సిబ్బందితో విస్తృతంగా చర్చించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి మాట్లాడుతూ గర్బిణీ స్త్రీలను నమోదు చేసే దశలోనే హైరిస్క్ గర్బదారణ కేసులను ముందుగా గుర్తించి తగిన బర్త్ ప్లానింగ్ చేసి నిరంతర ఫాలో అప్ నిర్వహిస్తే మాతృమరణాలను నివారించవచ్చని అన్నారు. ఈ విషయంలో వైద్య సిబ్బంది అందురు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ మాధవిలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గీత, డాక్టర్ సత్యవతి, డాక్టర్ లావణ్య, డాక్టర్ కౌశిక్, వసంత డిప్యూటీ డెమో, సునంద సెక్షన్ ఇంచార్జి, సంబంధిత కేసులకు సంబంధించిన డాక్టర్లు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి, పలువురు జిల్లా అధికారులు, వైద్యాధికారుల దృశ్యం

## మూగజీవాలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా వేయించుకోవాలి

**-పశువైద్యాధికారిణి డాక్టర్ గీత**

**మోమిన్‌పేట్. డిసెంబరు 23. ప్రభాతవార్తః** నేటి నుండి ఈ నెల 31 వరకు మూగజీవాలకు నట్టల నివారణ మందు తప్పకుండా వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారిని డాక్టర్ గీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గొర్రెలు, మేకలు గల రైతులు మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు టీకాలు వేయించుకోవాలని సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి, ఎన్కతల, మొరంగపల్లి, మేకవనంపల్లి, చిమల్దరి, గ్రామంలలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొసిగి శివకుమార్ పశు వైద్య సిబ్బంది, గోపాల్ మిత్రలు, కాపాలాదారులు తదితరులు పాల్గొన్నారు.


మూగజీవాలు నట్టలమందు వేస్తున్న పశు వైద్యులు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

**కీసర, డిసెంబరు23, ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఒక వరంలాంటిదని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌జికె కాలనీకి చెందిన ఆలియాబేగంకి 60 వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ పథకం పేదలకు ఆపద సమయంలో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు మాట్లాడుతూ పేద కుటుంబాలు అనారోగ్య కారణాలతో ఆర్థికంగా కుంగి పోకుండా ఉండేందుకు సీఎం సహాయనిధిని ప్రభుత్వం ఎంతో ప్రాదాన్యతతో అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో కృషి చేస్తున్నారని అన్నారు. అవసరంలో ఉన్నవారు భయపడకుండా ముందుకు వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షులు జహంగీర్, మైనార్టీ విభాగం అధ్యక్షులు యూనిస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కాంనరగెస్ పార్టీ అధ్యక్షులు రామారావు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు

# కంది, శనగ పంటల్లో తెగుళ్ళపై రైతులకు అవగాహన


పంటలను పరిశీలిస్తున్న అధికారులు


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రసవేత్తలు

**కొడంగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కంది, శనగ పంటలలో తెగుళ్ళు, వాన్యధులను ముందస్తుగా గుర్తించడంపై రైతు క్షేత్ర ప్రదర్శన, అవగాహన కార్యక్రమం నిర్వమించారు. మంగళవారం ఎస్‌బిఐ ఫౌండేషన్ మద్దతుతో స్మార్ట్ క్రాప్ ప్రాజెక్టులో భాగంగా ఇక్రిశాట్ కొడంగల్ డివిజన్‌లోని రావులపల్లి గ్రామంలో రైతు క్షేత్ర ప్రదర్శన, అవగాహన నిర్వమించారు. ఈ సందర్భంగా కంది, శనగ పంటలలో తెగుళ్ళు, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం, సమగ్ర పంట ఆరోగ్య నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంపై వ్యవసాయ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు, నిపుణులు డాక్టర్ జబా జగదీష్, సురజ్ మిశ్రా, బాల క్రిష్ణ, రాజేంద్ర, రాజు, గోపాల్ అగ్రిబిడ్, కృషివాస్ ప్రతినిధి స్వామిలతో పాటు మండల వ్యవసాయ అధికారి ఎన్. శ్రీలత, ఏఈఓ సుమ తదితరులు రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. తెగులు, వ్యాధి లక్షనాలు గుర్తించడం, జీవ విత్తన చికిత్సల వాడకం, అవసరానికి అనుగుణంగా పురుగుమందుల వాడకం, వ్యవసాయ పద్ధతులు స్వీకరించడంపైఅచరణాత్మక శిక్షణ ఇచ్చారు. సకాలంలో పంట రక్షణ కోసం రైతుల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించడం, స్థిరమైన పద్ధతిలో ఉత్పాదకతను మెరుగుపరచడం తదితర అంశాలపై రైతులకు వివరించారు.

## నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

**కీసర, డిసెంబరు 23, ప్రభాతవార్త** కీసరలో హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లను ఆ ఫౌండేషన్ కోచైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ మొగులూరి ఎలిజబెత్‌రాణి పంపిణీ చేశారు. మంగళవారం కీసర, నాగారం, దమ్మాయిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు సుమారు 3,500దుప్పట్లు, 1000 చీరెలను పంపిణీ చేశారు. గత 22సంవత్సరాలుగ సేవలు అందినట్లు ఆమె వివరించారు. కోవిడ్ సమయంలో కూడా నగరంలో వివిధ ప్రాంతాల్లో అనేక సేవలు నిర్వహించ మన్నారు. ఈ చలి కాలంలో నిరుపేదలకు 10వేల దుప్ప ట్లు పంపిణీ చేయటానికి ప్రణాళికలు రూపొం దించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో మేడ్చల్ జిల్లా ఫౌండేషన్ ఇంచార్జి కొండ శ్రీశైలం, బండారు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



కీసరలో హెచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేసిన ఫౌండేషన్ కో చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ మొగులూరి ఎలిజబెత్‌రాణి, పాల్గొన్న తదితరుల దృశ్యం

## ఆశా కార్యకర్తల లెప్రసి పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి....



**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందం**

**శంకర్‌పల్లి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఆశా కార్యకర్తల లెప్రసీ పెండింగ్ డబ్బులు చెల్లించాలని సి హెచ్ ఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ డిసెంబర్లో చేసే లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లించాలని గతంలో పెండింగ్లో ఉన్న లేప్రోసి డబ్బులు, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా కార్యకర్తలకు 18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పారితోషకం లేని అనేక పనులు ఆశా కార్యకర్తలతో చేయిస్తున్నారని వారికి పని భారం పెరిగిందని అన్నారు కాబట్టి పారితోషికం లేని పనులను ఆశా కార్యకర్తలు చేయించకూడదని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు శంకరపల్లి మండల కన్వీనర్ బోడ మల్లేష్ ఆశా వర్కర్స్ యూనియన్ శంకర్పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు నాగమణి, భవాని కోశాధికారి స్వప్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి బిడిఎల్ చౌరస్తా సెంటర్‌లో ఫ్లడ్ లైట్ల పోల్ ఏర్పాటు చేయాలి..

**శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్, కమిషనర్‌కు వినతి**

**శంకర్‌పల్లి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** శంకర్ పల్లి బీడీఎల్ చౌరస్తా సెంటర్ పాయింట్ లో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఫ్లడ్ లైట్ల స్థంభాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, మంగళ వారం నాడు శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చౌరస్తాలో రాత్రి వేళ చాలా చీకటిగా ఉండడం తో పటాన్ చెరువు మరియు హైదరాబాద్ మార్గాల ద్వారా శంకర్ పల్లి కి వచ్చే రోడ్డు పల్లంగా ఉండడం, మరో వైపు చీకటిగా ఉండడం వల్ల వేగంగా వచ్చే వాహనాలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా మద్యం మత్తులో ఉన్న వాల్లు, ఆకతాయిలు వేగంగా వెలితే ప్రాణాలు పోయో ప్రమాదం ఉందన్నారు. అక్కడే ఉన్న రెడ్డి కాలనీ కి సంబంచిన విద్యార్థులు, ఉద్యోగస్తులు మరియు ఆ దగ్గరలోనే ఉన్న అయ్యప్ప స్వామి టెంపుల్ కు వచ్చే భక్తులు ఆ చౌరస్తా గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కాబట్టి వెంటనే సంబందిత శాఖ అధికారులు, స్థానికి కమిషనర్, విద్యుత్ శాఖ ఏఈ, జిల్లా కలెక్టర్ స్థానికి ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు వెంటనే స్పందించి ఫ్లడ్ లైట్ల పోల్ తో పాటు స్పీడ్ బ్రేకర్లు కూడా ఏర్పాటు చేయాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ తో పాటు ఉపాధ్యక్షులు సీ. జైరాంరెడ్డి, పీ. కార్తీక్ లు, జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, జాయింట్ సెక్రటరీ రవి యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహేందర్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల ధారణతో సమాజంలో ఆధ్యాత్మిక భావన మరింత బలపడుతుంది: నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి


అయ్యప్ప పూజలో పాల్గొన్న శ్రీవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు

**షాద్‌నగర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** అయ్యప్ప మాలధారణతో సమాజంలో భక్తి భావం పెంపొందుతోందని బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. నెల్లి మాధవి–శ్రీవర్ధన్ రెడ్డి కూతురు నెల్లి సాత్విక జన్మదినాన్ని పురస్కరించుకొని, కుటుంబ సమేతంగా శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద (భిక్ష) వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలో ఐక్యతను, సద్భావనలను పెంపొందించడమే కాకుండా ధార్మిక విలువలను మరింత బలోపేతం చేస్తాయన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని అనేక సంవత్సరాలుగా నిర్వహించే భాగ్యం లభించడం అదృష్టమని, అయ్యప్ప స్వామి కృప అందరి పైన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అందే బాబయ్య, అశోక్ గౌడ్ గురు స్వామి భూపాల చారి, చెంది మహేందర్ రెడ్డి, కందూరి మనోహర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, నరసింహ గౌడ్, విజయ్ కుమార్, మల్చలం మురళి గురుస్వామి, వాడ కట్టా విజయ్ కుమార్, చెట్ల వెంకటేష్, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, ఋషికేష్, శ్రీనివాస్ చారి, మోటే శ్రీనివాస్, గుంత సత్యం, కిషోర్ కుమార్ రెడ్డి , జంబుల నరసింహ, గంద్రతి శివశంకర్, లింగారం సాయి, పుట్నాల సాయి, గజ్జల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో సజావుగా సాగింది.

## చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**పూజల్లో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి**

**షాద్‌నగర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుందని దాని ద్వారా సమాజంలో ఐక్యత, భక్తిభావం పెరుగుతుందని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి వారి ఆలయంలో అయ్యప్ప స్వాముల కొరకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వన్నాడా ప్రకాష్ గౌడ్ స్వామి, గున్నేలి రమేష్ స్వామి, అయ్యప్ప స్వాములు మరియు మాజీ కౌన్సిలర్స్ కానుగు అనంతయ్య, ఈశ్వర్ రాజు, పాలమాకుల చెన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, పల్లె రఘుపతి రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## యువత మేలుకో.. గ్రామాన్ని ఏలుకో..

**లింగారెడ్డి గూడ సర్పంచ్ రాజు ఉపసర్పంచ్ అశోక్ లను సన్మానించిన జర్నలిస్ట్ కేపీ**

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** యువత మేలుకుంటేనే సమాజం బాగుపడుతుం దని షాద్‌నగర్ జర్నలిస్టు కెపి తెలిపారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ నూతన సర్పంచుగా భారీ మెజార్టీతో గెలుపొందిన ఎంపీ రాజు అదేవిధంగా ఉపసర్పంచ్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యక్తిగత కార్యదర్శి లింగా రెడ్డిగూడెం అశోక్‌లను తన స్వగృహంలో మర్యాద పూర్వకంగా సన్మానించారు. పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీతో గెలుపొంది అందరి మనసులను గెలుచుకోవడమే కాకుండా విజయాన్ని సొంతం చేసుకున్న మీరు భవిష్యత్తులో మరిన్ని రాజకీయ పదవులు అధిరోహించాలని జర్నలిస్టు కేపీ ఆకాంక్షి ంచారు. మీడియా పరంగా ఎల్లవేళలా తన సహకారం గ్రామానికి ఉంటుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఎంతో సమన్వ యంతో గ్రామ పెద్దల ఆశీస్సులతో గెలుపొందిన వీరికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని ఆశించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఎన్నిక సైతం వారు మర్యాదపూర్వకంగా సన్మానించారు.